# NALANDA TODDLERS

*Press Coverage of 1st Annual Day Celebrations*

*at Sri Nagar Colony Branch on 22nd & 23rd April, 2018*

ఈనాడు
అమరావతి

ఆదివారం 22 ఏప్రిల్ 2018 24 పేజీలు




**ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యం**

**పటమట, న్యూస్‌టుడే:** నలంద టాడ్లర్స్ శ్రీనగర్ కాలనీ శాఖ వార్షికోత్సవం పటమటలోని ఫన్‌టైమ్స్ క్లబ్‌లో శనివారం నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. రెండో డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి చిన్నారులకు సర్టిఫికెట్స్, బహుమతులను అందజేశారు. నలంద స్కూలు ప్రధానోపాధ్యాయురాలు మాదల పద్మజ , ఇన్‌ఛార్జి గొల్లపూడి దమయంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

A.M.A.R.A.V.A.T.H.I
సాక్షి 24|7 అమరావతి
ఆదివారం 22-4-2018

# ఉత్సాహంగా నలంద టాడ్లర్స్ వార్షికోత్సవం



ప్రతిభ చూపిన చిన్నారులతో దేవినేని అపర్ణ, మాదల పద్మజ, దమయంతి తదితరులు

లబ్బీపేట: సాయం సంధ్యవేళ ఆహ్లాదభరితమైన వాతావరణంలో నలంద టాడ్లర్స్ శ్రీనగర్ కాలనీ బ్రాంచి వార్షికోత్సవం ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది. బుడి బుడి నడకలతో చిన్నారులు వేసిన నృత్యాలు ఆహూతులను అలరించాయి. వేదికపై చిన్నారుల నృత్యాలను చూసిన తల్లిదండ్రులు. అమ్మమ్మ, నాయనమ్మ తాతయ్యలు మురిసిపోయారు. రెండో డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ పాల్గొని పలు విభాగాల్లో ప్రతిభ చూపిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. నలంద స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాదల పద్మజ మాట్లాడుతూ నలంద విద్యావిధానంలో విద్యార్థుల ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ ఏ విధంగా సాధ్యపడుతుందో తెలియజేశారు. నలంద టాడ్లర్స్ ఇన్‌చార్జి గొల్లపూడి దమయంతి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అమరావతి
20
విజయవాడ
ఆదివారం 22 ఏప్రిల్ 2018



# ఘనంగా వార్షికోత్సవం

**పటమట, ఏప్రిల్ 22 :** చిన్నారుల బుడిబుడి నడకలు.. ఆనందోత్సాహాల మధ్య 'నలంద టాడ్లర్స్' శ్రీనగర్ కాలనీ బ్రాంచ్ వార్షికోత్సవం శనివారం రాత్రి ఫన్ టైమ్స్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథి రెండో డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ చిన్నారులకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబరచిన చిన్నారులను నలంద స్కూల్ హెడ్-మిస్ట్రెస్ ఎం.పద్మజ అభినందించారు. స్కూల్ ఇన్‌చార్జ్ గొల్లపూడి దమయంతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. చిన్నారుల వివిధ ప్రదర్శనలు చూసిన వారి తల్లిదండ్రులు, నానమ్మలు, తాతయ్యలు, అమ్మమ్మలు మురిసిపోయారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు